జననేత పాదయాత్రకు ఐదేళ్లు

కేక్ కట్ చేసి వైసిపి నాయకుల సంబరాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జననేత జగనన్న ప్రజాసంకల్ప పాదయాత్రకు ఆదివారంతో ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ వైఎస్ఆర్సీపి నాయకులందరితో కలిసి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకోవడం కోసం జగనన్న ప్రారంభించిన ప్రజాసంకల్ప పాదయాత్ర నేటితో ఐదేళ్లు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, జగనన్న ప్రజాసంకల్ప యాత్ర సమయంలో ప్రతిపక్షాలు ఎన్నో ఇబ్బందులు తలపెట్టిన కూడా జగనన్న ఎక్కడ వెనకడుగు వేయకుండా దేవుడు దయతో ప్రజలందరి ఆశీర్వాదాలతో ప్రజాసంకల్పయాత్ర పూర్తి చేశారన్నారు. అలాగే విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన కత్తి ఘటనలో నాడు నేనే ప్రత్యేక సాక్షినని, జగనన్నను ప్రజాధారణ చూసి ఓర్వలేక అయనను ఎదుర్కోలేక ప్రతిపక్షాలు జగనన్నను అంతం చేయాలని చూశారని, దేవుని దయవల్ల నాడు జగనన్నకి ఏం కాలేదన్నారు. అలాగే ప్రజల కోసం ఇంతలా కష్టపడుతున్న జగనన్నను చూసి ప్రతిపక్షాలు అబద్దపు ఆరోపణలు కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు కలగజేయాలని చూస్తున్నారని, ప్రజలందరూ ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని 2024 ఎన్నికలలో ప్రజలు గట్టిగా ప్రతిపక్షాలకు బుద్ధి చెప్తారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన జగనన్న సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డ్ సభ్యులు, గుమ్మడి బాలకృష్ణ, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, గురు దశరథ్, వడ్ల తంగాల్ బాలాజీ, రమణయ్య యాదవ్, సునీత సింగ్, ఇందిరా, ఋషేంద్ర మని, దన లక్ష్మి,భక్తవత్సలం, భారత్ రెడ్డి, నాని, లీలా, అర్కొడ్ శంకర్, మధవయ, కొల్లూరు హోరి, లక్ష్మి పతి, నరసింహులు, చల్లా జయరామయ్య, దామోదర, సేన్నిరు కుప్పం శేఖర్, బాబు, గాడిపాకుల కిరణ్, విజయ్ కుమార్ రెడ్డి, పసాల కృష్ణయ్య, వినాయక,మని, గురవ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పజాసంకల్పయాత్ర సంబరాలు

విశాలాంధ్ర-పలమనేరు : సీఎం వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర ప్రారంభించి నేటికి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలమనేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలు మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ,టౌన్ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్,మాజీ టౌన్ కన్వీనర్ మండి సుధా,రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్లు ఛాన్నా కమల్,కిరణ్, స్థానిక కౌన్సిలర్లు బిఆర్సి కుమార్, నాగరాజ్, కోదండరామయ్య, శ్యాంసుందర్ రాజ్,హైదర్,మున్నా,రహీం ఖాన్ హేమంత్,రవి, షబ్బీర్, రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,జగ్గా, తదితరులు పాల్గొన్నారు.

8న చంద్రగ్రహణం కారణంగా టిటిడి స్థానిక ఆలయాల మూత

విశాలాంధ్ర - తిరుపతి : చంద్రగ్రహణం కారణంగా నవంబరు 8న మంగళవారం ఉదయం 8.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు టిటిడి స్థానికాలయాల తలుపులు మూసివేస్తారు. స్థానికాలయాల్లో ఉదయం 7.30 నుండి 8.30 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం ఉంటుంది.మధ్యాహ్నం 2.39 గంటల నుండి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటలు ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీగా వస్తోంది. రాత్రి 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి ఆలయశుద్ధి, కైంకర్యాలు నిర్వహిస్తారు. భక్తులు ఈ విషయాలను గమనించాలని కోరడమైనది.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో ఈ మేరకు ఆలయ కార్యక్రమాలు జరుగుతాయి.తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో రాత్రి 8 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 8 నుండి 8.30 గంటల వరకు అభిషేకం, రాత్రి 8.30 నుండి 10 గంటల వరకు అలంకారం, సహస్రనామార్చన, నివేదన, దీపారాధన, రాత్రి 10 నుండి 10.15 గంటల వరకు ఏకాంత సేవ నిర్వహిస్తారు.

చంద్రగ్రహణం కారణంగా 11 గంటల పాటు శ్రీవారి ఆలయం మూత - బ్రేక్ దర్శనాలు రద్దు - నవంబరు 7న సిఫార్సు లేఖలు స్వీకరించబడవు

విశాలాంధ్ర - తిరుపతి : చంద్రగ్రహణం కారణంగా నవంబరు 8న మంగళవారం ఉదయం 8.30 నుండి రాత్రి దాదాపు 7.30 గంటల వరకు 11 గంటల పాటు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. ఈ కారణంగా బ్రేక్ దర్శనం రద్దు చేసినందున నవంబరు 7న సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.మంగళవారం మధ్యాహ్నం 2.39 గంటల నుండి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది.చంద్రగ్రహణం కారణంగా శ్రీవాణి, రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను టిటిడి రద్దు చేసింది. రాత్రి 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి చేసిన అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరడమైనది.

నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ ఎంబీఏ విద్యార్థులకు రాధా రామ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఆదివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు గూడూరు, నెల్లూరు నారాయణ సంస్థల్లో చదువుతున్న 120 మంది ఎంబీఏ విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 29 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్మెంట్ సెక్రటరీ వై. వినయ్ కుమార్ మాట్లాడుతూ ఎంపికైన 29 మంది విద్యార్థులకు వార్షిక వేతనం 2.53 లక్షల రూపాయలు లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ కంపెనీకి తమ విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికలకు సంబంధించిన సరైన శిక్షణ క్రమ పద్ధతిలో ఇస్తుండడంతో విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. అదేవిధంగా మిగిలిన విద్యార్థులకు కూడా నిరంతరంగా శిక్షణ ఇస్తున్నామని వారిని కూడా రాబోయే కంపెనీలలో 100 శాతం ఎంపికయ్యేలా చేస్తామన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు 20 కంపెనీలు కళాశాలకు వచ్చాయన్నారు. మరిన్ని కంపెనీలు వచ్చే అవకాశం ఉందన్నారు. 2021-22 విద్యా సంవత్సరానికి అత్యధిక వార్షిక వేతనం 10 లక్షల రూపాయలతో ప్రముఖ బహుళ జాతీయ కంపెనీ బైజుస్కుకు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. సగటున ఆరు లక్షల వార్షిక వేతనంతో మరి కొంతమంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విశ్వక్సేనారెడ్డి, ఏఓ కొండారెడ్డి, డీన్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ డాక్టర్ గంగినేని ధనుంజయ, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ మహబూబ్ బాషా, ప్లేస్మెంట్ ఆఫీసర్స్ సందీప్ రెడ్డి, డాక్టర్ బి.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో మార్పు కోసమే ప్రజా సంకల్పయాత్ర:డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం : పేద ప్రజల జీతాల్లో మార్పు తీసుకురావడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోనే వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం పోరాటం కోసం నాడు గాంధీజీ పాదయాత్ర చేస్తే, నేడు రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చడానికి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేశారని గుర్తు చేశారు. పాద యాత్రలు చేయడం ఒక్క వైఎస్సార్ కుటుంబానికే తగునని, ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్ర రాజకీయ నాయకులు చేసే పాదయాత్రలు నమ్మకండని హితవు పలికారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవ్వరైనా అనుకుంటారు అన్న చంద్రబాబుకు వత్తాసు పలికే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు సిగ్గుపడాలని అన్నారు. ఎస్సీలకు ఎలాంటి న్యాయం చేశారో చెప్పాలని, ప్రశ్నించారు. నేను పదవులకోసం పోరాడడం లేదూ. నేను ఓటర్ల కోసమే పాటుపడుతున్నాని తెలిపపారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమాలు అందించి. ప్రతి ఒక్కరూ వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరించే విధంగా చూడాలని నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ధనంజయ వర్మ,రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయ రెడ్డి, సుబ్బయ్య, పద్మనాభశెట్టి, శేఖర్ రాజ్, లోకనాధంనాయుడు, పద్మనాభ రెడ్డి, చందురాజ్, శేషాద్రి, పలువురు పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల వేసి నివాళ్లు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రభుత్వం పారదర్శక పాలన:చెవిరెడ్డి

నూటికి నూరు శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం -మహా పాదయాత్రలో ఎంపీపీ మోహిత్ రెడ్డి
కుంట్రపాకం పంచాయతీలో రూ.కోటి నిధులతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - తిరుపతి : గడపగడపకు మహా పాదయాత్రలో భాగంగా తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమంలో ఏ గడపకు వెళ్ళినా ప్రభుత్వ పారదర్శక పాలన, సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలు అమలు పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మహా పాదయాత్రలో భాగంగా మోహిత్ రెడ్డి గడపగడపకు పర్యటించారు. కుంట్రపాకం పంచాయతీలోని నాగూరు కాలనీ, శ్రీరామపురం, ఎగువ చేనేతపల్లి, దిగువ చేనేత పల్లి, కొత్త ఇల్లు, కుంట్రపాకం, కుంట్రపాకం హరిజన వాడ, ఎస్టీ కాలనీ, కుంట్రపాకం అరుంధతి వాడ గ్రామాలలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఎంపీపీ ప్రతి గడపకు వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. వారి సమస్యలు తెలుసుకుంటూ, వారు పొందుతున్న లబ్ధి తెలియజేస్తూ.. పథకాల బుక్ లెట్ ను వారికి అందజేశారు. అంతకుముందు నాగూరు కాలనీలో సర్పంచ్ సర్పంచ్ శుభ పద్మనాభ రెడ్డి, కరమాల వల్లీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ముస్లిం సాంప్రదాయ పద్దతుల్లో చేతి కంకణం, నియాజ్ టోపీ, నమాజ్ షాల్ తో ఘనంగా సత్కరించి గౌరవించారు. గజమాలలతో సత్కారం, పూల వర్షం కురిపిస్తూ హారతులు పట్టిన ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డి కి బాసటగా..

గడప గడప కు మహా పాదయాత్రలో ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడిగా, ఆయన సేవలకు అభినందనలు చూపుతూ ఆదరిస్తున్న ప్రజలకు రుణపడి ఉంటామని ఎంపీపీ మోహిత్ రెడ్డి మీడియా సమావేశంలో అన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి కి బాసటగా ఉంటామని భరోసా కల్పిస్తుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కుంట్రపాకం పంచాయతీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ 1 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలియజేశారు. ఇవీ అభివృద్ధి పనులు కుంట్రపాకం పంచాయతీలో రూ.1 కోటికి పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. నాగూర్ కాలనీ, కుంట్రపాక హరిజనవాడలో రూ.51 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే నాగూర్ కాలనీ శ్రీరామపురం స్మశాన వాటికలు అభివృద్ధికి రూ.24.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. కుంట్ర పాకం, నాగూర్ కాలనీలో గ్రామ వేదికలు ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా రోడ్డు మరమ్మతులకు, గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ. 30 లక్షలు వెచ్చించామని వెల్లడించారు. మరికొన్ని అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నట్లు వివరించారు. అనంతరం ప్రజలు తమ వినతులు తెలియజేశారు. ప్రధానంగా నాగూర్ కాలనీ లో కాలువల నిర్మాణానికి విన్నవించారు. నిరుపేదలకు ఇళ్ల పథకం కింద ఇంకా పట్టాలు జారీ చేయలేదని తెలియజేశారు. మరికొందరు రెవెన్యూ సమస్యలను ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. వెంట నడుస్తున్న అధికారులతో అప్పటికప్పుడే మాట్లాడిన ఎంపీపీ పరిష్కారానికి కృషి చేశారు. వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, కుంట్రపాకం పంచాయతీ సర్పంచ్ శుభ పద్మనాభ రెడ్డి, ఉప సర్పంచ్ మురళి, కరమాల వల్లీ, ఎంపీటీసీ రెడ్డయ్య, బుచ్చిరెడ్డి, అవినాష్, తోకల కేశవ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, ఎం.బాబు, చంద్రా రెడ్డి, ఎం. రాజా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గురుధర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, వసంత, దనమ్మ, శ్రావణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఫ్లైఓవర్ బ్రిడ్జి పై గుంతలు -పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంటలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై, బ్రిడ్జి ముందు రోడ్డు మధ్యలో ఉన్న గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎన్నో దశాబ్దాల కల రేణిగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం. బ్రిడ్జి నిర్మాణం సైతం కొన్ని సమస్యల వలన ఆలస్యం అయినప్పటికీ ఎట్టకేలకు పూర్తి అయింది అన్న సంతోషం కూడా లేక పోయింది. బ్రిడ్జి పై రాకపోకలు ప్రారంభమయిన కొన్ని సంవత్సరాలకే బ్రిడ్జి పై , బ్రిడ్జి ముందర గుంతలు ఏర్పడ్డాయి. బ్రిడ్జి పై ఏర్పడ్డ గుంత భాగంలో ఇనుప రోడ్డు బయటికి వచ్చి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జి పై ఉన్న మాత్రమే అనుకుంటే, దీనికి తోడు ఇప్పుడు బ్రిడ్జి మొదలు దగ్గర రోడ్డు మధ్యలో మరొక గుంత ఏర్పడింది. ఈ గుంత మూలాన ఎంతో మంది ద్విచక్ర వాహన దారులకు చిన్న చిన్న ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. వర్షం కురిసిన రోజులలో అయితే ఇక చెప్పనక్కరలేదు. గుంతలో నీరు చేరి గుంత కనపడకుండ పోతుంది. ఆ సమయంలో ద్విచక్ర వాహన దారులకు ప్రాణ సంకటంగా మారుతోంది. కార్లు అయితే గుంత వలన దారుణంగా దెబ్బతింటు న్నాయి. ఈ సమస్య వలన పెద్ద ప్రమాదాలు జరగక మునుపే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

యదేచ్ఛగా ఇసుక దోపిడి

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట మండల పరిధిలో స్వర్ణముఖినది పరివాహక గ్రామాలలో ఇసుక దోపిడీకి గురవుతుంది. స్థానికుల సమాచారం మేరకు వేముగుంటపాలెం పంచాయితీ పరిధిలో కాలువగట్టు గ్రామంవద్ద నుంచి స్వర్ణముఖి నదిలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ఇసుక కబ్జాదారులు. యదేచ్ఛగా ఇసుకను తరలించి సొమ్ముచేసుకుంటున్నారు. ఇసుక పాలసీపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న ఇసుక బకాసురులు ప్రభుత్వానికి సవాల్ గా మారుతున్నారు. కాలవగట్టు ప్రాథమిక పాఠశాలవద్ద, కోట నాయుడుపేట ఆర్ అండ్ బి రహదారిపక్కనే ఇసుక డంపింగ్ చేసి ఉన్నారంటే, వీరు ఏస్థాయికి తెగిస్తున్నారు తెలుస్తోంది. స్థానికులు ఇసుక దోపిడీ గురించి, స్థానికఅధికారులకు సమాచారం ఇచ్చినా, స్పందించకపోవడంతో తిరుపతి జాయింట్ కలెక్టర్ కు ఇసుక దోపిడీ గురించి సమాచారం అందించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాలమేరకు స్థానిక అధికారులు తూతూ మంత్రంగా సోదాలు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. తమ గ్రామపరిధిలో ఇసుకను అక్రమంగా తరలిస్తే రానున్న రోజుల్లో సస్యశ్యామలంగా పండి తమ పంటపొలాలు, బీడుభూములుగా మారిపోతాయన్న ఆవేదనను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

సదాశివకోన శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి

ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల క్రీడా శాఖామాత్యులు ఆర్.కె.రోజా పుత్తూరులో కార్వేటినగరం రోడ్డులోని ఈశ్వరాలయంలో సదాశివకోన శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆదివారం పాల్గొన్నారు సదాశివ కోన శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చైర్మన్ గా జయచంద్రన్, సభ్యులుగా ఉదయ్ కుమార్, వాసుదేవ రెడ్డి, గోపి రమణ, కమలమ్మ, లక్ష్మీ, వరలక్ష్మి , కో ఆప్షన్ సభ్యులు గా అమరనాథ స్వామి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, మండల ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, పుత్తూరు శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సదాశివ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ రమేష్, దేవాదాయ శాఖ ఆలయాల ఇన్స్పెక్టర్ ముని కృష్ణయ్య, ప్రజా ప్రతినిదులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్న నాటి స్నేహితులతో ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి ఎస్వీ హై స్కూల్ పూర్వ విద్యార్థుల కలయికలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొని తన చిన్న నాటి మిత్రులతో కొంత సమయం సరదాగా గడిపారు. ఎస్వీ హై స్కూల్ లో 1987- 1988 వ సంవత్సరం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ చంద్రగిరి మండలం తొండవాడ వద్దనున్న పీఎల్ఆర్ హోటల్ లో కలుసుకున్నారు. తన స్నేహితుల ఆహ్వానం మేరకు ఆదివారం జరిగిన అ 'పూర్వ కలయిక' లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా పాల్గొని అందరితో కలివిడిగా మాట్లాడుతూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.ప్రతి ఒక్కరినీ పరిచయం చేసుకుని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి కుటుంబీకుల క్షేమ సమాచారం తెలుసుకున్నారు.నిత్యం ప్రజా సేవకై తపించే ఎమ్మెల్యే చెవిరెడ్డి తమతో కలసి సరదాగా కొంత సమయం గడిపినందుకు సహచర మిత్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

వివాహ మహోత్సవంలో మంత్రి రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండల పరిధిలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల క్రీడా శాఖామాత్యులు ఆర్.కె.రోజా పుత్తూరు మండలం వేపగుంట క్రాస్ వద్ద గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో పుత్తూరు మున్సిపల్ కో.ఆప్షన్ కౌన్సిలర్ షకీలా ఏకైక కుమారుడు వీ.ఎమ్. ఆరీఫ్ వివాహ మహోత్సవంలో ఆదివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, మండల ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, ప్రజా ప్రతినిదులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామికి వెండి కవచం బహుకరణ

విశాలాంధ్ర-కోట : కోట పట్టణంలో చోళులుకాలంలో నిర్మించిన అతిపురతనమైన శివాల యంలో వెలసియున్న శ్రీకామాక్షిదేవి సమేత శ్రీసోమేశ్వరస్వామికి గతంలో శివాలయం పూజారిగా ఉండిన సుబ్బా రావు బావ అయినటువంటి వాకాటి సుబ్రహ్మణ్యం దంపతులు దాత ృత్వంతో ఆదివారం లక్ష 75 వేల రూపాయలు విలువచేసే రెండు కేజీల వెండితో తయారుచేసిన కవచం పరమశివునికి అలంకరింప చేసేందుకు ఆలయధర్మకర్త,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజ్ గురుకుల్ శ్రీ కామాక్షి దేవి సమేత సోమేశ్వర స్వామికి వివిధ రకముల ద్రవ్యములతో పుష్పములతో పూజలు చేసి వినోద్ రెడ్డి చేతుల మీదుగా స్వామివారికి అలంకరింపచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాది.భాస్కర్,సుబ్బారావు,నాగరాజు గురుకుల్,బండి చిరంజీవి పలువురు భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర చేసి ఐదేళ్లు పూర్తి ఐన సందర్భముగా సూళ్లూరుపేట లో వైసీపీ అద్వర్యం లో సంబరాలు చేసుకున్నారు, ఆదివారం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కిలివేటి సంజీవయ్య చేతులు మీదుగా పూలమాల వేసి అనంతరం ఐదేళ్ల సంకల్ప యాత్ర కేకును చేతులు మీదుగా కట్ చేసి నేతలకు తినిపించారు,ఈ సందర్భముగా మాట్లాడుతూ రాష్ట్రం లో పేదరిక నిర్మూలనకు ప్రత్యేక పథకాలను పెట్టి బాబా సాహెబ్ అంబెడ్కర్ కలలను జగన్ మోహన్ రెడ్డి నిజం చేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి,పట్టణ వైసీపీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్రెడ్డి, వైసీపీ నేతలు జెట్టి వేణు యాదవ్,ఐతా శ్రీధర్,అలవల సురేష్, చిన్ని సత్యనారాయణ, చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి వార్డ్ కౌన్సిలర్లు, ఎంపీటీసీ లు , ఇతర నేతలు పాల్గొన్నారు.

నేడు నూతన భవనంలో డయల్ యువర్ కమిషనర్, స్పందన - కమిషనర్ అనుపమ అంజలి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ తాత్కాలిక నూతన కార్యాలయం స్విమ్స్ రోడ్ ఇరిగేషన్ కార్యాలయం ఎదురుగా వున్న భవనంలో ఉదయం 10 నుండి 11 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం, 11 నుండి 12 గంటల వరకు నేరుగా అర్జిలు, పిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణలు పాల్గొంటారని ఆమె ఓక ప్రకటనలో తెలియజేసారు. 0877-2227208 నంబర్ కి కాల్ చేసి తమ పిర్యాధులు, నేరుగా వచ్చి అర్జిలు, పిర్యాదులు ఇవ్వవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు.

9 నుండి మహతీలో సాంప్రదాయ ప్రదర్శనలు కూచిపూడి కళాక్షేత్రం పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక టిటిడి మహతి ఆడిటోరియం నందు ఈనెల తొమ్మిది , పది తేదీలలో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:00 వరకు కూచిపూడి , భరతనాట్యం , జానపదం, పేరిణీ, ఆంధ్ర నాట్యం లకు సంబంధించిన ప్రదర్శనలను ప్రదర్శించే అవకాశాలు కళాకారులకు కల్పిస్తున్నట్లు శ్రీకృష్ణ నటరాజాలయం, కూచిపూడి కళాక్షేత్రం ,నిర్వాహకులు.నాట్య చార్య వ్యవస్థాపక కార్యదర్శి కొండా రవి పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్లో ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ. స్టేజిపై ప్రదర్శించే నాట్య బ ృందాలు ఐదు నిమిషాల లోపు ప్రదర్శన జరపాలని కోరారు..తిరుపతి న ృత్య బాలోత్సవ్ -2022 నవంబర్ మాసం బాల దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్నట్లు .ఆయన తెలియజేశారు. ప్రదర్శనలో పాల్గొనదలచిన నాట్య బృందాలు 9849413592 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో ట్రెజరర్ .కొండ సాయినాథ్, భాను కుమార్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

బైపాస్‌రోడ్డు అంశంలో ఉద్యమం ఉధృతం: జేఏసి

విశాలాంధ్ర – వి.కోట: మండల కేంద్రమైన వి.కోటలో ట్రాఫిక్ నియంత్రణ అవసరం దృష్ట్యా మంజూరైన బైపాస్ రోడ్డు మండలం మీదుగా కాక పక్క రాష్ట్రం మీదుగా మార్చి మండల ప్రయోజ నాలకు భంగం కలిగేలా జరిగిన తీరును గమనిం చిన స్థానిక అఖిల పక్ష నాయకులు స్థానిక ప్రింట్, మీడియా తో కలసి ఐక్య కార్యాచరణ సమితిగా ఏర్పడి గత వారం రోజులుగా మండల ప్రజల అభిప్రాయాల పై సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. ఈ విషయం గా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు మిథున్ రెడ్డి, రెడ్డెప్ప, స్థానిక శాసనసభ్యులు ఎస్. వెంకటేగౌడ, ల వరకు తీసుకెళ్లారు. మండలానికి మంజూరైన బైపాస్ మొదటి ప్రతిపాదనతోనే మండలానికి ఉపయోగకరమని పాత ప్రతి పాదనతోనే బైపాస్ రోడ్డు వేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. బైపాస్ రోడ్డు మండలం మీదుగా కాకుండా పక్క రాష్ట్రాల వైపు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లనివ్వమని పేర్కొన్న జేఏసి బైపాస్ సాధించుకునేంత వరకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా..ప్రభుత్వం, అధికారులు దిగివచ్చేంత వరకు తగ్గేదేలేందంటున్నారు.

యువతకు జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు

రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర – పుంగనూరు: తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం చెందిన నాయకుల ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ కార్యాల యంలో ఆదివారం రోజున శ్రీరామ్ చిన్నబాబు నేతృత్వంలో మెగాజాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మెగాజాబ్‌మేళాకు పుంగ నూరు పట్టణానికి చెందిన రాజంపేట పార్ల మెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్ర మణ్యం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో రాష్ట్రంలో నిరుద్యోగులు అధికమంది కావడం జరిగిందని తెలిపారు అందులో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించే విధంగా మా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాలతో ఎన్నారై మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఈ జాబ్ మేళాకు రాజంపేట పరిధిలో ఉన్న అనేకమంది నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందడం జరిగిందని తెలియజేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరము జాబ్ కేలండర్ నిరుద్యోగ యువతకు విడుదల చేస్తానని హామీ ఇచ్చి నిరుద్యోగుల ఓట్లు వేయించుకొని తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత యువతనంత రోడ్డుపాలు చేయడం జరిగిందన్నారు మా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు బాలాజీ నాయక్ నూరుల్లా నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు ఏమాద్రి టిడిపి మైనార్టీ యువ నాయకుడు నూరు తదితరులు పాల్గొన్నారు.

దుప్పి మాంసం స్వాధీనం: వ్యక్తి అరెస్ట్

పలమనేరు విశాలాంధ్ర దుప్పి మాంసం స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే డిఎఫ్ ఎఫ్ ఎఫ్ ఆర్ వో ఆదేశాల మేరకు ఎఫ్ ఎస్ ఓ రమేష్ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని బయ్యప్ప గారి పల్లె పంచాయతీ చెత్త పెంట గ్రామ సరిహద్దుల్లో ఎం కోటూరు బీట్ నందు చిట్టిబాబు అనే వ్యక్తి వద్ద ఉన్న దుప్పిమాంసం కత్తి ని స్వాధీనం చేసుకొని ఫారెస్ట్ కార్యాలయం వద్ద అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎఫ్ ఆర్ వో నయుం తెలిపారు. ఈ దాడుల్లోహైమావతి,శ్రీనివాసులు,షణ్ముగం,తదితరులు పాల్గొన్నారు

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

విశాలాంధ్ర – కార్వేటినగరం: ఈతకు వెళ్లి విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొల్లగుంట గ్రామం బీసీ కాలనీలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా... కొల్లాగుంట బీసీ కాలనీకి చెందిన వి.రవి, లావణ్య కుమారుడు వి.యువశంకర్(10) స్థానిక సాయి విద్యానికేతన్ ప్రైవేటు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో యువశంకర్ తన తమ్ముడు ఎ వి.పార్థీన్(7), అదే గ్రామానికి చెందిన మనోజ్(8) కలసి గ్రామ సమీపంలోనే కుశస్థలీ నదిలో ఈతకు వెళ్లారు. అయితే నదిలో ఉన్న బండ పై ఎక్కడంతో యువ శంకర్ కాలుజారి నీటిలో పడటంతో ఊపిరి ఆడకుండా అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో అతని తమ్ముడు. వారితో వచ్చిన మనోజ్ గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకునే లోపే యువశంకర్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు కుమారుడి మృత దేహాన్ని చూసి బోరున విలపించారు. మేస్త్రీ పని చేసుకుంటూ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్న కల కళ్లముందే ఎ చెదిరిపోయిందని తలలు బాదుకుంటూ రోధించడం అక్కడి వారి గుండెలు పిండేశాయి. ఎప్పుడూ ఎక్కడికీ పంపించని పిల్లలు నేటు ఏటిలో ఈతకోసం వెళ్లి మృత్యువాత పడటం గ్రామస్తులు జీర్ణించుకోలేక గ్రామం సోఖసంద్రంగా మారింది.

పంట పొలాలపై ఏనుగుల గుంపు బీభత్సం

విశాలాంధ్ర – రామకుప్పం : మండల పరిధిలోని. అటవీ సమీప ప్రాంతమైన పులి మడుగు తాండ గ్రామ సమీపంలో శనివారం రాత్రి ఏనుగుల గుంపు పంట పొలాలపై పడి తిన్నంత తిని తొక్కి నాశనం చేశాయి. బాధిత రైతు లైన భాస్కర్ నాయక్, చంద్రశేఖర్ నాయక్ లకు చెందిన వరి పంటను చేయడమే కాకుండా వ్యవసాయ పరికరాలు కూడా ధ్వంసం చేశాయని . అలాగే మామిడి కొమ్మలు విరిచేసి అపార నష్టం కలిగించాయని దీంతో బాధిత రైతులు తాము అప్పులు చేసి పంటలు పండిస్తుంటే పంట కోతకు వచ్చిన సమయంలో ఏనుగులు వచ్చి తొక్కి నాశనం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏనుగుల గుంపు పంటలపై పలుమార్లు పడి వేల రూపాయలు ఆస్తి నష్టం వాటిలిందని పేర్కొన్నారు. అటవీ అధికారులు వెంటనే ఏనుగులను తమ పంట పైకి రాకుండా అటవీ లోతట్టు ప్రాంతాల్లో తరిమి చర్యలు తీసుకోవాలని తమ పంట నష్టాన్ని అంచనావేసి నష్ట పరిహారం అందివ్వాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ముగిసిన అధ్యాయం చంద్రబాబు చరిత్ర:నారాయణస్వామి

విశాలాంధ్ర – కార్వేటినగరం : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చరిత్ర ముగిసిన అధ్యాయమని డిప్యూటీసీఎం నారాయణస్వామి అన్నారు. ఆదివారం మండల పరిధి టీటీడీలో విలీనం చేసిన ఆకత్తూరులో వెలసి ఉన్న శ్రీవరథవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 18 సంవత్సరాలు అధికారంలో ఉంటూ వచ్చిన చంద్రబాబు రాష్ట్రానికి చేసింది శూన్యమని ఎద్దేవ చేశారు. నవరత్నాలను వ్యతిరేఖించే వారు క్యాన్సర్ రోగితో సమానమని అన్నారు. చంద్రబాబు ఆఖరి దశలో ఉన్నారని, రామోజీరావు రాధాకృష్ణ టీవీ-5 వారు రెండవ దశలో ఉన్నారని, అదే విధంగా పవన్ కళ్యాణ్ మొదటి దశలో ఉన్నారని వీరు రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటూ క్యాన్సర్ రోగులకు సమానంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సీపీ నాయకులు ప్రతి పక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం వైఎస్సార్ లేదన్నారు. కుల వ్యవస్థలకు స్వస్తి పలికిన వ్యక్తి నిత్యం పేదల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ అని అన్నారు. అలాంటి కుటుంబంతో సన్నిహితంగా ఉండటం నాలో మనోధైర్యాన్ని పెంచుతుదన్నారు. కుల వృత్తులను పెంచి పోషించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. హిందూ సాంప్రదాయాన్ని గౌరవించే ఎకైక సీఎం జగనన్న అని అభివర్ణిందించారు. అందుకే హిందూ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. మూడు రాజదానులు ఏర్పాటుకు ప్రజలు కట్టుబడి ఉన్నరని, చంద్రబాబు రియల్ ఎస్టేట్ కోసమే అమరావతిలో రాజదాని ఉండాలని తన సామాజిక వర్గాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు. అనంతరం కొటార్వేడులో నిర్మాణం చేపడుతున్న అగస్తీశ్వర స్వామి ఆలయ నిర్మాన్ని సందర్శించారు. అదే విధంగా గొల్లకండిగ గ్రామంలో సర్పంచ్ భారతి కుమారుడు హరీష్ నూతన దంపతులను ఆశీర్వాధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ దనంజయవర్మ, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి,ఏఎంసీ చైర్మన్లు క్రిష్ణయాదవ్, కమలాకర్రెడ్డి(పెనుమూరు)సర్పంచ్ పుష్పాంజలి, పురంధర్, కోఆప్షన్మెం బర్ పట్నం ప్రభాకర్రెడ్డి, వైస్ చైర్మన్ చేతన్ కార్తీక్ రెడ్డి, శేఖర్ రాజు, కృష్ణమూర్తినాయుడు, పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్లాలి:సిపిఐ

విశాలాంధ్ర – కార్వేటినగరం : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు పిలుపుచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జీడీ నెల్లూరు నియోజకవర్గ ముఖ్య సమావేశం ఆదివారం కార్వేటి నగరంలో పి .మార్ కొండయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. మతాన్ని, మూఢనమ్మకాన్ని, ఆర్ఎస్ఎస్ విధానాలను అడ్డుపెట్టుకుంటూ ప్రజలను విభజించి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పరిపాలన చేస్తూ అన్ని వర్గాల ప్రజలను దగా చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.2014 లో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందాయని తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రజలకు అన్ని విధాల మేలు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పై కావస్తున్న 2019లో ఎన్నికలు వచ్చినా హామీలను అమలు చేయకపోగా సంక్షేమంపథకాల పేరుతో అభివృద్ధిని పక్కన పెట్టడాన్ని విమర్శించారు నిత్యవసర వస్తువుల ధరల ను అదుపు చేయకపోగా బస్ చార్జీలు ,కరెంట్ చార్జీలు, ఇంటి పన్ను, ఆస్తి పన్ను, చెత్త పన్ను, నీటి పన్ను లను పెంచి సామాన్య తరగతి ప్రజలను జీవితాలతో ఆడుకుంటున్నదని విమర్శించారు భవిష్యత్తులో బిజెపి మోడీ ప్రభుత్వం, వైఎస్ఆర్సిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిడి నెల్లూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి. మారకొండయ్య.

పశువుల ఆసుపత్రా..పక్కా గృహమా...!!

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం పశువైద్యశాల ఊరు పేరు లేకుండా పక్కా గృహం లా దర్శనమిస్తోంది.ఈ వైద్యశాల నూతనంగా నిర్మించి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ పశువైద్యశాలకు బోర్డ్ కూడా పెట్టకపోవడం పై ఆ శాఖ అధికారుల పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలన్న గుర్తించలేని విధంగా ఆసుపత్రి నిర్వహణ జరుగుతూ ఉంది.సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి పశువుల ఆసుపత్రి బోర్డ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

పుంగనూరులో ప్రజాసంకల్ప పాదయాత్ర ఐదేళ్ల సంబరాలు

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఐదేళ్ల కావడంతో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం రోజున మున్సిపల్ బస్టాండ్ వైఎస్ఆర్ విగ్రహం ఎదుట సంబరాలు చేసుకోవడం జరిగింది ముందస్తుగా వైఎస్సార్ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిత్తూరు ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఐదు సంవత్సరాలు కావడంతో ఈ సంబరాలను రాష్ట్రవ్యాప్తంగా వాడ వాడల జరుపుకుంటున్నామన్నారు ప్రజాసంకల్ప పాదయాత్రతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల బాధలన్నిటిని గుర్తించి ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను నేరుగా అందించి ప్రజా ప్రభుత్వం గా పేరు ప్రఖ్యాతులు సాధించడం జరిగిందన్నారు అధికారంలోకొచ్చి మూడున్నర సంవత్సరం కాలంలోనే మేనిఫెస్టోలో ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలియజేశారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంతోమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతున్నదని తెలియజేశారు అమ్మఒడి విద్యా దీవెన జగనన్న తోడు జగనన్న జీవిత రైతు భరోసా సచివాలయ వ్యవస్థ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడం జరిగిందని ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు అండగాఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మూడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాజీ మున్సిపల్ చైర్మన్ ఫక్రుద్దీన్ షరీఫ్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

విశాలాంధ్ర – వి.కోట: మండలంలో ఓటరు కార్డులకు ఆధార్ కార్డు అనుసంధానం చేసే కార్యక్రమం జరుగు తున్న తీరును పలమనేరు ఆర్డీవో రామ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారం మండలం చేరుకున్న ఆయన ఓటర్ల కు ఆధార్ అనుసంధాన ప్రక్రియ స్పెషల్ క్యాంపైన్ డే ను స్థానిక తహసీల్దార్ సీతారాం తో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. అనుసంధాన కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలకు ఓటరు కార్డు తో ఆధార్ కార్డు అనుసంధానం ఎలా చేయాలో సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి యాదవపతి, వార్డు సభ్యులు ఎస్. కే. ఖాదరాఖాన్‌లు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం ఉదయం ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని చెన్నై శంకర్ నేత్రాలయ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంద న్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారు90 మంది కంటి ఆపరేషన్ లకు డాక్టర్ 40 మంది ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందరినీ ఆదివారం సాయంకాలం ప్రత్యేక వాహనంలో చెన్నై శంకర్ నేత్రాలయనికి తరలించి కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి స్వస్థలాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. కంటి ఆపరేషన్ లకు ఎంపిక కాబడిన వారికి భోజన వసతి కల్పించడం జరుగుతుందని క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలాజీ యాదవ్ తెలిపారు. కంటి ఆపరేషన్లకు ఎంపిక కాబడిన వారు వారి వెంట ఆధార్ కార్డు జిరాక్స్ తట్ట బెడ్ షీట్ తీసుకు రావాలని తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని చిన్నారితో పాటు యువకుడు మృతి

విశాలాంధ్ర – కార్వేటినగరం :ట్రాక్టర్ను ఢీకొని యువకుడుతో సహ చిన్నారి మ ృతి చెందిన సంఘున మండల పరిధిలోని గాజంకి సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు మండలంలోని గాజంకి దళితవాడకు చెందిన మదు (30) ఇంటిలో జరుగుతున్న శీమంతానికి వెదురుకుప్పం మండలం అగ్రహారం గ్రామంలో మదు చెల్లెను ఆహ్వానించారు. దీంతో మదు చెల్లెలు, మరిది వంశీ(17)తో పాటు బుజ్జి(3) శీమంత కార్యాక్రమానికి పంపించారు. అయితే పచ్చికాపలంలో బస్సు దిగిన వంశీ గాజంకిలోని మదుకి మేము పచ్చికాపల్లంలో ఉన్నామని ఫోన్ చేశాడు. దీంతో మదు తమ ద్విచక్రవాహనంలో పచ్చికాపల్లం వెళ్లి వంశీతో పాటు చిన్నారి బుజ్జి గాజంకి వెళ్తుతూ ఇగువ ఎర్రమరాజుపల్లెకి గాజంకి మార్గ మధ్యంలో ముందు ట్రాక్టర్ వెనుక ఆర్టిసీ బస్సు మధ్యలో ద్విచక్రవాహనం వెళ్లుతూ ట్రాక్టర్ను ఢీకొన్నాడు. ఈ క్రమంలో అదుపుతప్పి క్రింద పడటంతో ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో మదు. చిన్నారి బుజ్జి అక్కడిక్కడే మ ృతి చెందారు. వంశీ న ృహతో ఉండటంతో 108 వాహనం ద్వారా తిరుపతి రూయా అస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గాజంకి గ్రామానికి చెందిన గ్రామస్తులు సంఘటన స్థలంలో బోరున రోదించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 1978 నాటి పరిస్థితులు రిపీట్ కాబోతోంది

1978లో ఇందిరా గాంధీ తిరిగినప్పుడు ఎటువంటి ప్రజాస్పాందన ఉందో అదే స్పందన నేడు స్పష్టంగా కనిపిస్తోంది.

టీటీడీ ప్రతి రోజూ వేల మందికి ప్రోటోకాల్ దర్శనం ఇస్తోంది. ప్రోటోకాల్ దర్శనంలో పారదర్శకత తీసుకురావాలి.

ప్రోటోకాల్ దర్శనంలో తప్పులు జరుగుతున్నాయి. రోజువారీగా ఎవరెవరికి ప్రోటోకాల్ దర్శనాలు ఇస్తున్నారు? ఎంతమందికి ఇస్తున్నారు? టీటీడీ శ్వేత పత్రం విడుదల చేయాలి

విశాలాంధ్ర – తిరుపతి: జిల్లాలో జిల్లా కలెక్టర్, తిరుపతి ఎస్పీ, జిల్లా మంత్రి, తిరుపతి ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్, టీటీడీ ఈవో, సిమ్స్ డైరెక్టర్, మహిళా యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీ వీసీలు అందరూ ఒకే సామాజిక వర్గం చెందిన వారే.ముఖ్యమంత్రి సొంత కులానికి పెద్దపీట వేసి సామాజిక న్యాయం చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు.నిన్న వెంకటేశ్వర యూనివర్సిటీలో సామాజిక న్యాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదం.ఎరువులపై జిఎస్టి విధించడం దుర్మార్గం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎరువులపై జిఎస్టి ఎత్తివేస్తాం.2014లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరుపతి నిరుపేద మహిళలకు మంజూరు చేసిన 7వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉచితంగా కట్టిస్తాం.2024లో మన్నవరం బెల్ ఫ్యాక్టరీని పునర్ ప్రారంభిస్తాం.రాహుల్ గాంధీ జోడో యాత్రతో బిజెపి కిందకెళ్ళిపోవడం ఖాయం.తెలంగాణలో జోడో యాత్ర కొనసాగుతుంటే, తిరుపతిలో రాహుల్ గాంధీ తిరిగినట్టుగా ప్రజలు భావిస్తున్నారు.సుమారు 1500 కిలోమీటర్ల పైగా పూర్తి చేసుకున్న రాహుల్ గాంధీ జోడో యాత్ర.2024లో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం.భారత్ జోడో యాత్ర తరఫున తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 12 స్ట్రీట్ కార్నర్స్ లో కాంగ్రెస్ శ్రేణులు పర్యటన. కరపత్రాలు పంపిణీ.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ తిరుపతి జిల్లా చైర్మన్ రవి, యార్లపల్లి గోపి గౌడ్, పూతలపట్టు ప్రభాకర్, తేజోవతి, శాంతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం కారణంగా 11 గంటల పాటు శ్రీవారి ఆలయం మూత

- బ్రేక్ దర్శనాలు రద్దు - నవంబరు 7న సిఫార్సు లేఖలు స్వీకరించబడవు

విశాలాంధ్ర – తిరుపతి :చంద్రగ్రహణం కారణంగా నవంబరు 8న మంగళవారం ఉదయం 8.30 నుండి రాత్రి దాదాపు 7.30 గంటల వరకు 11 గంటల పాటు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. ఈ కారణంగా బ్రేక్ దర్శనం రద్దు చేసినందున నవంబరు 7న సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.మంగళవారం మధ్యాహ్నం 2.39 గంటల నుండి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది.చంద్రగ్రహణం కారణంగా శ్రీవాణి, రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను టిటిడి రద్దు చేసింది. రాత్రి 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి చేసిన అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరడమైనది.

9 నుండి మహతీలో సాంప్రదాయ ప్రదర్శనలు

విశాలాంధ్ర – తిరుపతి : స్థానిక టిటిడి మహతి ఆడిటోరియం నందు ఈనెల తొమ్మిది , పది తేదీలలో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:00 వరకు కూచిపూడి , భరతనాట్యం , జానపదం, పేరిణీ, ఆంధ్ర నాట్యం లకు సంబంధించిన ప్రదర్శనలను ప్రదర్శించే అవకాశాలు కళాకారులకు కల్పిస్తున్నట్లు శ్రీకృష్ణ నటరాజాలయం, కూచిపూడి కళాక్షేత్రం ,నిర్వాహకులు.నాట్య చార్య వ్యవస్థాపక కార్యదర్శి కొండా రవి పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్లో ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ. స్టేజిపై ప్రదర్శించే నాట్య బ ృందాలు ఐదు నిమిషాల లోపు ప్రదర్శన జరపాలని కోరారు..తిరుపతి న ృత్య బాలోత్సవ్ -2022 నవం బర్ మాసం బాల దినోత్సవం సందర్భేగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రదర్శనలో పాల్గొనదలచిన నాట్య బృందాలు 9849413592 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

భవన నిర్మాణ కార్మికులపై నిర్లక్ష్యం తగదు:ఏఐటీయూసి

విశాలాంధ్ర - తిరుపతి : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, భవన నిర్మాణ నిధుల్ని వాడుకోవడమే తప్ప వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధ కృష్ణ విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రథమ మహాసభ బైరాగి పట్టెడ, గంధమనేని శివయ్య భవనంలో ఆదివారం ఎన్. శ్రీరాములు అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధ కృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి మూడు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపి వేసిందన్నారు. ఇసుక, సిమెంటు, ఐరన్, బిల్డింగ్ మెటీరియల్ ధరలు విపరీతంగా పెరిగి పోవడంతో సక్రమంగా పనులు లేక నిర్మాణ రంగ కార్మికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర సంక్షేమ బోర్డులో నిధులు కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని అత్యున్నత న్యాయస్థానం చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్‌కు బడ్జెట్ విడుదల చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని విన్నవించినా ముఖ్యమంత్రి పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ తీరుతో స్థానిక అధికారులు ఆఫీసులు తెరవక పోవడంతో సేవలు అందని పరిస్థితి నెలకొందన్నారు. ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు కె. కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు, రాష్ట్ర ప్రభుత్వం ఘతంలో ప్రకటించిన పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా నాయకులు యస్. డి. రవి, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాణి,శివకుమార్, భవన నిర్మాణ సంఘం నాయకులు హరి బాబు, శ్రీనివాసుల, చంద్ర బాబు, మోహన్ రెడ్డి, కార్తీక్ పెద్ద ఎత్తున భవననిర్మాణ కార్మికులు జిల్లా నలుమూలలనుండి పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ లీకేజీలపై ఐఐటీ నిపుణుల పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ పై భాగంపై అవుతున్న లీకేజీలను ఆదివారం తిరుపతి ఐఐటీ ప్రొఫెసరు ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. వారి వద్ద ఉన్న ఆధునిక, పురాతన టెక్నాలజీని మేళవించి లీకేజీ నివారణకు నిపుణులు ప్రయత్నాలు చేశారు. గతంలో ఆలయ పైభాగాన మూడు పర్యాయాలు కాంక్రీట్ వేసి ఉండడంతో వారు మూడు చోట్ల డ్రిల్లింగ్ చేసి నమూనాలు సేకరించారు. మూడు చోట్ల తీసిన నమూనాలను ఆధునిక పద్ధతిలో పురాతన కట్టడాల నిర్మాణంలో వినియోగించే పదార్థాల మిశ్రమంతో తయారుచేసిన రసాయనాన్ని ఆ రంధ్రాల్లో వేశారు. పది రోజులు పాటు వేచి చూడాలని చెప్పారు. రసాయనం ఎంతవరకు వ్యాపించి ఏ మేరకు లీకేజీని అరికడుతుందో అంచనా వేయనున్నట్లు వారు తెలిపారు. తదుపరి ఆలయ పైభాగాన వేసిన మూడు లేయర్ల కాంక్రీట్లను పూర్తిగా తొలగించి పాత సున్నపు స్లాబుపై మిశ్రమ రసాయనం పూత వేయనున్నట్లు వారు చెప్పారు. రసాయన పూత వేయాలంటే మంచి ఎండలు ఉండాలని నిపుణులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, డీఈ మురళీధర్, ఏఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గొడుగుచింత గోవిందయ్యకు ఎన్టీఆర్ ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు, ప్రముఖ కవి గొడుగుచింత గోవిందయ్యకు బళ్లారిలో ఆదివారం నందమూరి తారక రామారావు శత జయంతి ప్రతిభా పురస్కారం అందజేశారు. విశ్వ విఖ్యాత, నట సార్వ భౌమ, పద్మశ్రీ, డాక్టర్ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా బళ్లారిలోని కృష్ణా నగర్ క్యాంప్ లో జరిగిన కార్యక్రమంలో గొడుగుచింత గోవిందయ్యకు ఈ ప్రతిభా పురస్కారం అందజేశారు. కృష్ణానగర్ గ్రామ పెద్దలు లయన్ గారపాటి రామకృష్ణ చేతుల మీదుగా ఈ పురస్కారం ఆయన ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సాహితీ మిత్రులు గోవిందయ్యను అభినందించారు.

ముక్కంటి సేవలో హాస్యనటుడు రాకెట్ రాఘవ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం జబర్ దస్థ్ హాస్యనటుడు రాకెట్ రాఘవ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రజా సంకల్పయాత్రకు నేటికి 5 ఏళ్లు:భూమన

విశాలాంధ్ర - తిరుపతి : ఐదేళ్ల క్రితం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర చంద్రబాబు నాయుడిలో తెలుగు దేశం పార్టీలో ప్రకంపనలు సృష్టించిందని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మకంగా నిలిచిపోయిన వైఎస్ జగన్ ప్రజా సంకల్పయాత్రను ప్రారంభించి, నేటికి 5 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక చెన్నారెడ్డి కాలనీలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఐదు కోట్ల మంది ఆంధ్ర రాష్ట్ర ప్రజల స్వప్న సాకారం కోసం 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాద యాత్ర చేశారన్నారు.పాదయాత్రలో ప్రజలకు మాటిచ్చిన విధంగా అధికారంలోకి వచ్చి పెను మార్పులు తీసుకువచ్చారన్నారు. తన పాదయాత్ర సమయంలో హత్యాయత్నం జరిగినా వెరవకుండా ధైర్యంగా ముందుకు సాగారన్నారు.పాదయాత్ర అంటే చంద్రబాబు నాయుడిలా పత్రికా సమావేశాలు పెట్టడం కాదని అనునిత్యం ప్రజలతో మమేకమైన్నారని అన్నారు.

ముక్కంటి ఆలయానికి వెండి గంట వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి ఆదివారం హైదరాబాదుకు చెందిన బి.శ్రీకాంత్ రెడ్డి అనే భక్తుడు ఒక కిలో బరువు గల వెండి గంట వితరణగా ఇచ్చారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు ఈ వెండి గంటను స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సిఎం స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నాం: మంత్రి పెద్ది రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : పీఎల్ఆర్ జాబ్ సెంటర్ ద్వారా ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందించిన గౌ రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మొత్తం 109 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా పుంజుకోవాలనే ముఖ్య ఉద్దేశం తో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో జాబ్ మేళాలు ఏర్పాటు చేసిన గౌ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి. ఇప్పటి వరకు జాబ్ మేళాల ద్వారా మూడు జిల్లాల పరిధిలో 11897 మందికి ఉద్యోగాలు ఒక్క పుంగనూరు నియోజకవర్గం లో మొత్తం 6127 మందికి ఉద్యోగాలు, ఆర్మీ కు 161 మంది ఎంపిక కార్యక్రమం లో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసి చైర్మన్ శ్రీ ఏ మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ శ్రీ కే.అర్.జే భరత్, గూడూరు ఎమ్మెల్యే శ్రీ వరప్రసాద్, టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ తదితరులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాటల్లోనే పీఎల్ఆర్ జాబ్ మేళా ద్వారా అనేక మందికి ఉద్యగ అవకాశాలు చూపిస్తున్నారు మనవంతు బాధ్యత గా తీసుకుని, ఈ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని భావించాం వారి కుటుంబాలకు ఆర్థికంగా వారు అండగా నిలవాలని మేము ఈ చర్యలు తీసుకున్నాం దీనికి ప్రధాన కారణం సిఎం శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి విధానాలే ఏ రాష్ట్రంలో, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దాదాపు 2.27 లక్షల మంది కార్యదర్శులను గ్రామ సచివాలయంలో నియమించారు. వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి మరో 2 లక్షల మందికి పైగా ఉపాధి కల్పించారు ఇలా మొత్తంగా 4 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిది నిరంతరం ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి సిఎం వైఎస్ జగన్ బాటలో నడుస్తున్నామని అన్నారు.

ఏర్పేడులో వైసీపీనాయకుల సంబరాలు

విశాలాంధ్ర - ఏర్పేడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పేడు లోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు . దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శ్రీకాళహస్తి నియోజ కవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ఇంచార్జ్ గున్నేరు కిషోర్ రెడ్డి సూచనల మేరకు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల తో అలంకరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీత, వైస్ ఎంపీపీలు టీ జనార్దన్ రెడ్డి, జె శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు పి గురువారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు నల్ల పాలెం శివయ్య, కరీముల్లా, ప్రభు కన్నలి లోకనాథ్ రెడ్డి కన్నలి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ భరత్, సర్పంచులు దొడ్డి ముని రామయ్య ,పెంచల పెంచలయ్య మహిళా నాయకురాలు మంచి సురేఖ, చంగల్ రాయులు, రాజేంద్ర,ముని రెడ్డి, మురుగన్ పాల్గొన్నారు.

రామనామస్మరణతో సాగిన బాలకాండ అఖండ పారాయణం

విశాలాంధ్ర - తిరుపతి: ప్రపంచంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు 13వ విడత బాలకాండ అఖండ పారాయణం భక్తజనరంజకంగాజరిగింది. శ్రీ హనుమత్ సమేత సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల సమక్షంలో కార్యక్రమం ఆద్యంతం రామనామస్మరణతో సాగింది. ఇందులో 61 నుండి 65 సర్గల వరకు గల 137 శ్లోకాలను పారాయణం చేశారు. యోగవాసిష్టం - ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. వేద పండితులు అఖండ పారాయణం చేయగా పలువురు భక్తులు భక్తిభావంతో వారిని అనుసరించి శ్లోక పారాయణం చేశారు. టిటిడి ఈఓ శ్రీ ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య ప్రవా రామకృష్ణ సోమయాజి, ధర్మగిరి వేద పాఠశాల పండితులు శ్రీ కె.రామానుజాచార్యులు, శ్రీ పివిఎన్ఎన్.మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన వేద పారాయణ దారులు, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన పండితులు పాల్గొన్నారు. హైదరాబాదుకు చెందిన శ్రీ నాగరాజు బృందం కార్యక్రమం మొదట్లో "ఎంతో రుచిరా ... చివర్లో "వీరమారుతి గంభీర మారుతి...." భజన కీర్తనలను వీనులవిందుగా ఆలపించారు. కార్యక్రమంలో టిటిడి అధికారులు, పండితులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టిఫిన్ దుకాణంలో దొంగలు

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిషత్ కార్యాలయం పక్కనే ఉన్న ఎం జె ఆర్ (రెడ్డి గారి దిబ్బ గిరిజన) కాలనీలో శనివారం రాత్రి దొంగలు పడ్డారు.దుగ్గరాజుపట్నం ప్రధాన రహదారి పక్కనే ఉన్న టిఫిన్ దుకాణానికి సంబంధించిన బొంకును తాళాలు పగలగొట్టి ధ్వంసం చేశారు. అందులో ఉన్న వస్తువులు,నగదును చోరీ చేశారు. దీంతో బంకు నిర్వాహకుడు లేబురు మల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఉదయం ఫిర్యాదు చేశారు. గతంలోనూ ఈ కాలనీలో రెండు పర్యాయాలు ఇలాంటి దొంగతనాలు జరిగాయి. ఆ దొంగతనాల్లో ఒకరిది పల్సర్ బైక్ పోగా, మరొకరి కారుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు అపహరించబడ్డాయి.

ఉపాధ్యాయ లోకానికి వజ్రవేలురెడ్డి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :పుత్తూరు మండల పరిధిలో ఎస్.టి.యు. మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డైట్ వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ గత సంవత్సరం కీర్తిశేషులైన వజ్రవేలు రెడ్డి ప్రథమ వర్ధంతి సభ ఆదివారం ఉదయం పుత్తూరు మెయిన్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టియు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, వజ్రవేలు రెడ్డి మిత్రులు మాట్లాడుతూ శ్రీ వజ్ర వేలు రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులుగా, ఆదర్శ సంఘ నాయకులుగా, ఎల్లప్పుడూ చిరునవ్వుతో అందరికీ అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయ లోకం పై చెరగని ముద్ర వేశారని ఆయన భౌతికంగా దూరమైనప్పటికీ అందరి హృదయాలలో శాశ్వతంగా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టియు రాష్ట్ర సహాధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ వజ్రవేల్ రెడ్డి లాంటి నాయకులను కోల్పోవడం ఎస్టియు సంఘానికే కాకుండా ఉపాధ్యాయ వర్గానికి తీరనిలోటు అన్నారు. ఎస్ టి యు ఉపాధ్యాయువాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ వజ్రవేలు రెడ్డి గారు సంఘ నాయకులు గానే కాకుండా ఉత్తమ ఉపాధ్యాయులుగా, మంచి పరిపాలనాధక్షులుగా అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిగా అందరి హృదయాలలో నిలిచిపోతారని తెలియజేశారు డైట్ ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ చెంగల్రాజు గారు మాట్లాడుతూ వజ్రవేలు రెడ్డి గారు ఎల్లప్పుడూ చెరగని చిరునవ్వుతో అందరి హృదయాలు గెలిచారని వారు అందరికి ఆదర్శమని తెలియజేశారు. సమావేశం అనంతరం ఎస్.టి.యు. నాయకులు స్థానిక పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పళ్ళు, రొట్టె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్టియు సంఘ నాయకులు, వజ్రవేలు రెడ్డి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని వారికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్టీయూ చిత్తూరుజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవరాజులరెడ్డి, మోహన్, రాష్ట్ర కౌన్సిలర్ కటారి మోహన్ రెడ్డి,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, డివిజనల్ కన్వీనర్లు యువరాజు, రమేష్ నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు , సురేష్ , వి.యం.రవి, గంగామోహన్ వెంకటేశులు కేశవులు శివప్రసాద్ నాగేంద్రరాజురామచంద్రారెడ్డి ,దేవరాజులు ముత్యాల హరి అమర్నాథ్ రెడ్డి ,వజ్రవేలు రెడ్డి మేనల్లుళ్ళు కమల్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ జోలికి వస్తే చూస్తూ ఊరుకోం

విశాలాంధ్ర - వెంకటగిరి : జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుంచి వైసీపీ రాక్షసి పాలన,అరాచక పరిపాలన, గుండాయిజం, రౌడీయిజం, ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసే విధంగా వైసిపి పరిపాలన కొనసాగిస్తుంది. జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ మీద రెకీ నెరవేర్చడం 250 కోట్ల రూపాయలతో పవన్ కళ్యాణ్ గారిని అంతమందించాలని ఆలోచనతో వైసిపి అగ్ర నాయకులు పథకం రచించడం పవన్ కళ్యాణ్ గారు ప్రజా సేవ కోసం వైజాగ్ వచ్చిన అక్కడ కావాలనే కందరగోల స ృష్టించి గొడవలు స ృష్టించి జనసేన నాయకుల్ని కార్యకర్తలను అరెస్టు చేసి జన వాణి కార్యక్రమాన్ని నిలిపి వేసే విధంగా ఆంక్షలు విధించి సరైన పద్ధతి కాదు జనసేన పార్టీ ఆవిరావే దినోత్సవానికి ఇప్పటి గ్రామం రైతులు భూమి మీటింగ్ కి ఇచ్చారని కక్షతో జగన్మోహన్ రెడ్డి ఇప్పటి గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా అని చెప్పి దాదాపుగా 50 ఇళ్ళను కూల్చివేయటం చాలా దారుణమైన విషయం రాష్ట్ర మొత్తం గుంతల మయం గా ఉంటే ఇప్పటి గ్రామంలో రోడ్డు వేస్తానని చెప్పటం విట్టూరంగా ఉంది. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్ మీద కుట్రలు పన్ని పవన్ కళ్యాణ్‌కి ఆపద గాని సృష్టిస్తే రెండు రాష్ట్రాల్లో ఉన్న జనసైనికులు దెబ్బకి రాష్ట్ర అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరిస్తున్నాము. 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన వైసీపీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి బెయిల్ రద్దుచేసి జైలుకు పంపించాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించు కుంటున్నాము మా అధినాయకుడు పవన్ కళ్యాణ్ కేటగిరి భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వంలో ఉన్న శ్రీ ప్రధానమంత్రిని కోరారు.

డిసెంబరు 3న అయ్యప్ప జ్యోతుల ఉత్సవం

విశాలాంధ్ర -సూళ్ళూరుపేట: సూళ్లూరు పేటలోని శ్రీ అయ్యప్ప స్వామిభక్త బృందం వారిచే ప్రతి ఏటా నిర్వహించే జ్యోతుల గ్రామోత్సవం మరియు 18 మెట్లకు పడికట్ల పూజ ఉత్సవాలను వచ్చే నెల 3 వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ వారు తెలియజేసారు, ఈ ఉత్సవాలకు సంబందించిన కరపత్రాలను ఆదివారం విడుదల చేసారు,ముందుగా కరపత్రాలు ప్రసన్న వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద ఉంచి పూజలు చేసిన అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది,డిసెంబర్ 3 వతేది ఉదయం గణపతి పూజ తో ఈ వేడుకలు ప్రారంబిస్తారు. అనంతరం గణపతి హెూమం,నవగ్రహ పూజ, ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అయ్యప్ప స్వామికి నెయ్యభిషేకం ఉంటుంది, భక్తులు నెయ్య తెచ్చి అభిషేకం చేసుకొని వచ్చును,ఈ వేడుకల్లో ప్రధానమైనది అయ్యప్ప జ్యోతుల గ్రామోత్సవం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం అవుతుంది,గ్రామోత్సవం అనంతరం 18 మెట్లకు పడికట్ల పూజ నిర్వహిస్తారు.మహిళలు దీపాలు వెంట తెచ్చుకొని ఈ జ్యోతుల ఉత్సవం లో పాల్గొని మొక్కులు తీర్చుకొనవలసిందిగా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు ,ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు పాదర్తి రవీంద్ర రెడ్డి,చంద్రమౌళి రెడ్డి, రాజగోపాల్,కొల్లి లీలామోహన్ రెడ్డి,మల్లి స్వామి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు చోటు చేసుకున్నాయి. స్థానిక వివరాలు మేరకు ఆదివారం అక్కరపాక గ్రామానికి చెందిన చింతపొడి వేమాద్రి సూళ్లూరుపేట నుండి అక్కరపాకకు మోటార్ సైకిల్‌లో వస్తుండగా అదే మార్గంలో చెన్నై నుండి నెల్లూరు వైపు వెళుతున్న కారు అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో వేమాద్రి తీవ్ర గాయాలు చోటుచేసుకున్నాయి. స్థానికులు వేమాద్రిని చికిత్స నిమిత్తం 108లో సూళ్ళూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

జీఈఎస్ ఆధ్వర్యంలో కళంకారీపై శిక్షణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:గాయిత్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ, డీసీ హ్యాండీక్రాఫ్ట్ ఆధ్వర్యంలో కళంకారీ పెయింటింగ్ పై రెండు రోజులపాటు శిక్షణ, అవగాహన కల్పించనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళంకారీ పెయింటింగ్ పై నైపుణ్యం ఉన్న కళాకారుల కోసం ఈనెల 8, 9వ తేదీల్లో క్రాఫ్ట్ డెమోన్స్ట్రేషన్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నామని జాతీయ అవార్డు గ్రహీత ఎం. విశ్వనాధ రెడ్డి కళాకారులకు వృత్తి నైపుణ్యంపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. పట్టణంలోని జయరామారావు వీధిలో ఉన్న గాయిత్రీ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో నిర్వహించే కళంకారీ శిక్షణా కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి ప్రాంత కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిన్నపిల్లలకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర -ఏర్పేడు: యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం నచ్చనేరి గ్రామం ఎస్టీ కాలనీ లో ఉన్న పిల్లలకు దాక్షీస్ యూనిఫామ్ చెన్నై వారి సహాయంతో కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్,యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ లు తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్, వినోద్ లు మాట్లాడుతూ పిల్లలకు కొత్త బట్టలు సహాయం చేసిన దాక్షీస్ యూని ఫామ్ చెన్నై వారికి యువనేస్తం అసోసియేషన్ తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనాథులకు, నిరుపేదలకు, వికలాంగులకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కష్టంలో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మహిళా కన్వీనర్ మునెమ్మ, అరుణ పాల్గొన్నారు.

నందిని బేకరీని ప్రారంభించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి - చంద్రగిరి మార్గంలోని విద్యానగర్ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నందినీ బ్యాకరీ అండ్ స్వీట్స్ ప్రారంభంలో ఆదివారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. గత 30 ఏళ్లుగా రుచికి, సుచికి ప్రాధాన్యత కల్పిస్తూ తిరుపతి నగర వాసులకు స్వీట్లు, బేకరీ పదార్థాలను అందిస్తున్న నందినీ బ్యాకరీ నూతన బ్రాంచి కస్టమర్ల మన్ననలు పొందాలని చెవిరెడ్డి ఆకాంక్షించారు. అంతకు ముందు నందిని బ్యాకరీ యజమాని రోశిరెడ్డి, నందిని రెడ్డిలు ఎమ్మెల్యే చెవిరెడ్డిని సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.

15 నుంచి చంద్రగిరిలో గంగమ్మ జాతర

వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: చంద్రగిరి పట్టణంలో ఈనెల 15వ తేదీ నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు గంగమ్మ జాతర ఉత్సవాలను నిర్వహించేలా పినపెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు ప్రత్యేకంగా ముద్రించిన వాల్ పోస్టర్లను స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. తొండవాడ సమీపంలోని పీఎల్ఆర్ హెూటల్ వద్ద ఎమ్మెల్యే చెవిరెడ్డిని కలసిన గ్రామ పెద్దలు గంగమ్మ జాతర నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లుపై చర్చించారు. అనంతరం జాతర ఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ వివరాలు తెలియ పరిచేలా ముద్రించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే చెవిరెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాకాల సతీష్ రెడ్డి, విరూపాక్షి శంకర్ రెడ్డి, పి.చంద్రశేఖర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.